అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు : 04

రాయలసీమ అరటి రైతులను ఆదుకోండి

- పార్లమెంట్‌లో గళం విప్పిన అనంత ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి:

తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన రాయలసీమ అరటి రైతులను ఆదుకోవాలని లోక్‌సభలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గళం వినిపించారు. రాయలసీమలో 40 వేల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్న అరటికి ఈ సీజన్‌లో ధరలు భారీగా పడిపోవడంతో, కోత ఖర్చులకు కూడా డబ్బు రాక రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో అరటి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభాన్ని పార్లమెంట్ దృష్టికి తీసుకు వెళ్ళారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రవాణ సాయం ప్రకటించడం ద్వారా రైతులకు కొంత ఉపశమనం లభించినప్పటికీ, రీఫర్ కంటైనర్లపై రైల్వే విధిస్తున్న అధిక ఛార్జీలు, ఖాళీ

అరటి రైతుల సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

కంటైనర్ల ఎమ్టి హాల్టేజి రుసుములు విధించడం ద్వారా రైతులపై భారీ ఆర్థిక భారం పడేలా చేస్తోందని ఎంపీ తెలిపారు. ఈ సీజన్లో రైతులు ఎదుర్కొన్న నష్టాలకు తక్షణ ఆర్థిక సహాయం అత్యవసరం అని, ఈ కీలక సమయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రీఫర్ ఫ్రైట్ రుసుములను సహజీకరించడం, ఖాళీ కంటైనర్ల ఎమ్టీ హాలేజి ఛార్జీలపై మాఫీ ఇవ్వడం ద్వారా రైతులపై పడుతున్న రవాణా భారం గణనీయంగా తగ్గుతుందన్నారు. అత్యంత ముఖ్యంగా, అనంతపురం నుంచి ముంబై, ఢిల్లీ వంటి ప్రధాన వినియోగ కేంద్రాలకు అరటి పండుకు ప్రత్యేక కార్గో రైళ్లు నడపడం ఎంతో ప్రయోజనకరమన్నారు. ఇది మార్కెట్ ప్రాప్తిని పెంచి, అమ్మకాల దిగ్విజయాన్ని నిరోధించి, రైతులకు న్యాయమైన ధరలు లభించేలా చేస్తుందని, ఈ చర్యలు అరటి ధరలు పడిపోవడం వల్ల ఏర్పడిన తక్షణ సంక్షోభాన్ని మాత్రమే కాదు, రాయలసీమలో అరటి ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక స్థిరత్వాన్ని అందిస్తాయన్నారు. అనంతపురంలో ఉత్పత్తి అయ్యే నాణ్యమైన అరటి జాతీయ మార్కెట్లకు చేరే మార్గంలో ఇదే ప్రధాన అడ్డంకిగా మారిందని, ఢిల్లీ, ముంబై వంటి నగరాలకు ప్రత్యేక కార్గో రైళ్లు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సీజన్‌లో రైతులు పొందిన నష్టాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతోపాటు, రీఫర్ రవాణా రుసుములను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.

కళ్యాణదుర్గం నగర ప్రజలకు "నగరవనం పార్క్"

- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా త్వరలో ప్రారంభం - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

నగరవణంలో అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, నగర వనంలో వ్యాయామం చేస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం డిసెంబర్ 4 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ప్రాంతంలోని ప్రజలకు అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రకృతి విరాజిల్లే పర్వత ప్రాంతంలో నగరవనం పార్కును అభివృద్ధి చేశారని, ఈ పార్కును త్వరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయాలని సంకల్పించినట్లు కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం ప్రాతః కాలమున వాకింగ్ దుస్తులతో పట్టణంలోని నగరవనంను అటవీ శాఖ అధికారులు, ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సందర్శించారు. అంటే ఈ ప్రాంతంలోని పచ్చదనాన్ని పలకరిస్తూ పార్కులోని హిల్ వ్యూ వరకు వెళ్లి నగర వనంలో సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే కళ్యాణదుర్గం పట్టణం కొండల నడుమ విస్తరించి ఉంది. అయితే కళ్యాణదుర్గం మున్సిపాలిటీగా మారి దశాబ్ద కాలం గడిచిన ప్రజలకు వినోదాన్ని అందించే వినోద కేంద్రాలు లేని పరిస్థితులున్నాయి.

అప్పుడప్పుడు దేవాలయాలకు వెళ్లడం, టీవీలు ఇంటికి రావడంతో సినిమాలకు కూడా వెళ్లకుండా టీవీలతోనే వినోదాన్ని వెతుకుంటున్న పరిస్థితులు. ఎక్కడైనా టూర్ కి వెళ్ళినప్పుడు ప్రకృతిని ఆస్వాదించే అవకాశాలను ఉపయోగించుకునేవారు. ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లి ట్రేక్కింగ్ చేయాల్సిన పని లేకుండా కళ్యాణదుర్గంలోనే ప్రకృతి ఒడిలో ఉన్న పర్వత ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా వినోద కేంద్రంగా తీర్చిదిద్దితే అద్భుతంగా ఉంటుందని ఆలోచన కలగడం హర్షనీయమని అదృష్టమని పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. తున్నారు. ప్రధానంగా వయోవృద్ధులు వ్యాఖ్యలకి వెళ్లేందుకు అవకాశం లేక ఇంటిపట్టునే ఉండాల్సిన పరిస్థితి. చిన్నారులకు విద్యార్థులకు వినోద కేంద్రాలు లేకపోవడం ఒక వెలితిగా ఉండేది. విభిన్న ప్రకృతి దృశ్యాలను కవర్ చేస్తూ సుదీర్ఘ ప్రయాణం చేసే ట్రేక్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, అభివృద్ధిలో భాగంగా అవసరమైన మట్టి రోడ్డు ఎమ్మెల్యే సొంతంగా వేయిస్తానని ప్రకటించడం ప్రశంసనీయమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో నగరవనాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఉన్నట్లుగా ప్రజలు గుర్తుకు గుర్తు చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో నగరవనాన్ని అభివృద్ధి చేయడానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే నడుం బిగించి ముందుకు సాగడాన్ని పట్టణ ప్రజలు స్వాగతిస్తున్నారు.

పంచాయతీరాజ్‌లో నూతన సంస్కరణలు హర్షణీయం

- డీడీవోల ఏర్పాటు కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

డీడీవో కార్యాలయాల కిందకు అన్ని కార్యాలయాలు అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి పవన్ సమ ప్రాధాన్యం

- డిప్యూటీ సీఎం పవన్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి - డి డి ఓ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి సవిత

డి డి ఓ కార్యాలయం ప్రారంభిస్తున్న మంత్రి , వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి

పెనుకొండ డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :

పంచాయతీ రాజ్ వ్యవస్థలో నూతన సంస్కరణలతో కూటమి ప్రభుత్వం పాలనను ప్రజల చెంతకు చేర్చిందని, ప్రజా సమస్యల పరిష్కారానికి డీడీవో కార్యాలయాలు మంచి వేదికలవుతాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. డివిజనల్ స్థాయిలో అన్ని కార్యాలయాలనూ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం కార్యాలయాలు నిర్మిస్తుంటే, ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చిన ఘనత జగన్ ది అని విమర్శించారు. పెనుకొండలో గురువారం నిర్వహించిన నూతన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి సవిత పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణ నాంది పలికిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభివనందనలు తెలుపుతూ, ఈ నిర్ణయం ఎంతో చారిత్రాత్మకమని కొనియాడారు. డివిజన్ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావడం వల్ల అటు ప్రజలకు, ఇటు పాలనకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. డీడీవో కార్యాలయాలు మినీ కలెక్టరేట్లగా ప్రజా సమస్యల పరిష్కారానికి మంచి వేదికలవుతాయన్నారు. డీడీవో కార్యాలయాలకు శాశ్వత భవనం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కు మంత్రి సవిత సూచించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ స్ఫూర్తిపంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ పనితీరే తమకు స్ఫూర్తి అని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకంద్వారా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, కాలువలు, గోకులం షెడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికిపెద్దపీట వేస్తూనే పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా ఆ శాఖ ఉద్యోగుల ఉన్నతి కోసం పదోన్నతులు కల్పిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. తాము చిరకాలంగా కోరుతున్న ప్రమోషన్లు రావడంతో పంచాయతీ రాజ్ ఉద్యోగులు ఎంతో ఆనందంగా ఉన్నారని, కూటమి ప్రభుత్వం పట్ల, డిప్యూటీ సీఎం పట్ల వారు ఎంతో కృతజ్ఞత చూపుతున్నారని వివరించారు. మరింత నిబద్ధతతో పనిచేసి డిప్యూటీ సీఎంకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా పనిచేస్తామని చెబుతున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ఫూర్తితో మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. జగన్ కూలిస్తే...మేం నిర్మిస్తున్నాం... అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. డివిజన్ స్థాయిలో ఉన్న అన్ని శాఖలను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ డీడీవో కార్యాలయాను మినీ కలెక్టర్లగా రూపొందిస్తోందని తెలిపారు. ఇలా అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండడం వల్ల పాలనా సౌలభ్యం కలుగడమే కాకుండా ప్రజా సమస్యలకు కూడా తక్షణ పరిష్కారాలు లభిస్తాయన్నారు. 201419 మధ్య రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఆనాడు గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులతో వీధి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. మరోసారి కూటమిప్రభుత్వం రావడంతో, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధికప్రాధాన్యమి స్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కేంద్ర నుంచి నిధులు తీసుకురావడంతో డిప్యూటీ సీఎంపవన్‌కల్యాణ్ ఎంతోకృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, డీడీవో రామకృష్ణయ్య, ఎంపీడీవో నరేష్ కృష్ణ, వివిధ శాఖల అధికారులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణ చౌదరి, టిడిపి నాయకులు రాష్ట్ర కురుబ సంఘం నాయకులు కృష్ణమూర్తి, పెనుకొండ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్లు ఈశ్వర్ ప్రసాద్, నడింపల్లి వెంకటేసులు, టిడిపి నాయకులు త్రివేంద్ర, బాబుల్ రెడ్డి ,మాజీ మండల కన్వీనర్ లు సిద్దయ్య, సిద్ధి లింగప్ప, మాజీ ఎంపీపీ పాతర్లపల్లి నరసింహులు, కౌన్సిలర్ల గీతాహనుమంతు, ఎస్ ఎస్ గిరి, మాజీ సర్పంచ్ లు అశ్వర్థనారాయణ, రోద్దం అశ్వర్థనారాయణ, కురుబవాండ్లపల్లి పెద్దన్న, సోమశేఖర్, మునిమడుగు ఆంజనేయులు, నాయకులు కురుబ వాండ్లపల్లి రామాంజనేయులు, చిన్నపోతన్న, వాసుదేవరెడ్డి, కొండారెడ్డి, దిద్దేబండ రామకృష్ణ, ఆదిశేషు, బండల నూర్ ,బిజెపి నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చిన్న సన్నకారు రైతులకు తొలి ప్రాధాన్యం - 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం అనుమతి - హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి

కనేకల్లు డిసెంబర్ 04 ప్రభాతవార్త

రైతుల తమ ఆరుగాలం శ్రమను ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో పెట్టి మోస పోవద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్.ఎల్.సి ఆయకట్టుదారులకు సూచించారు. కనేకల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడం జరిగేదన్నారు. పంట ఉత్పత్తులు చేతికి అందగానే చిన్న, సన్నకారు రైతులకు నిల్వ చేసుకోవడానికి తగిన సౌకర్యం లేకపోవడంతో పాటు ఆర్థిక సమస్యలతో తక్కువ ధరకే ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటున్నారన్నారు. కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ఇదే అదునుగా భావించి రైతుల నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ వస్తున్నారన్నారు. వైకాపా రాజకీయ ముసుగు ధరించిన ఇదే ప్రాంతాన్ని చెందిన ఓ వ్యాపారి గతంలో రైతుల నుంచి శెనగలు సేకరించి డబ్బు ఇవ్వకుండా ఎగ్గొట్టారని గుర్తు చేశారు. ఆ విధంగా రైతులు నష్టపోకూడదనీ, ఎవరి చేతుల్లో మోస పోకూడ దన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈసారి రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. పంట చేతికి వస్తూనే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేసేలా కేంద్రాలు ఏర్పాటు చేయించారన్నారు. రాయ దుర్గం ప్రాంతంలో గత ఏడాది ఖరీఫ్ సీజన్లో మూడు, నాలుగు కేంద్రాల ద్వారా సేకరణ చేపట్టగా... ప్రస్తుత ఖరీఫ్ లో 23 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దాంతో తమ పంట ఉత్పత్తులను వీలైనంత వరకు స్థానికంగానే అమ్ముకునే సౌలభ్యం రైతులకు లభిస్తుందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో 15వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చగా... 13,912 మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. ప్రస్తుత ఖరీఫ్లో 25వేల మెట్రిక్ టన్నులు సేకరణకు ప్రభుత్వం ముందే అనుమతించిందన్నారు. అవసరమైతే ఉన్నత స్థాయిలో చర్చించి అదనపు కొనుగోళ్లకు అనుమతి తీసుకుంటామన్నారు. గత ఏడాది బహిరంగ మార్కెట్ ధర కంటే ప్రభుత్వం ధర క్వింటాలపై రూ. 230 నుంచి రూ.250 వరకు అదనంగా ఉండేదన్నారు. ఎక్కువ మంది రైతులు కొనుగోలు కేంద్రాలకు అమ్ముకోవడానికి పోటీ పడటంతో కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయని తెలియజేశారు. ఈసారి అలాంటి పరిస్థితి తలెత్తకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతుల ధాన్యం కొనుగోలుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలోనే ప్రభుత్వం నుండి డబ్బు అందుతుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల, దళారీలకు విక్రయించి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులను ఆదుకునే విషయంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్న విషయంపై ప్రతిచోట చర్చ జరగాలన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు, రైతులు తమతమ ఇళ్లల్లో చర్చిస్తుంటే రైతుల కోసం మనం చేస్తున్న శ్రమ, తీసుకుంటున్న శ్రద్ధ అందరికీ అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, మాజీ కన్వీనర్ లాలేప్ప, ఆదర్శ భారతి సొసైటీ బ్యాంక్ చంద్రశేఖర్ గుప్తా , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు ఎస్.కే. మల్లికార్జున, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ

పీఎండిడికేవై ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడండి - జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:

పీఎండిడికేవై కింద రైతులకు అందుబాటులో ఉన్న అన్ని ప్రయోజనాలు పారదర్శకంగా, వేగంగా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ వ్యవసాయ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పియండిడికేవై పథకం అమలుపై అన్ని రాష్ట్రాల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి తృణాల్ ఠాకూర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి పథకం అమలుపై తీసుకోవాల్సిన చర్యలను, జిల్లాలలో చేపట్టిన కార్యాచరణ పై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయ విధానాలు ఇక్కడ ఎక్కువగా కనిపిస్తాయన్నారు. జిల్లా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇక్కడ వ్యవసాయం ముఖ్యమైన ఆధారంగా నిలుస్తుంది. కంది, వేరుశెనగ, శనగ, మొక్కజొన్న, పత్తి, చిన్న ధాన్యాలు, ఉద్యానవనం, పట్టు పరిశ్రమలపై గ్రామీణ జనాభా అధికంగా ఆధారపడుతుందని చెప్పారు. జిల్లా డీపీపీ ఉత్పాదకతను పెంపొందించడం, మౌలిక వసతుల కల్పన ద్వారా 2025-26 నుండి వ్యవసాయ, అనుబంధ రంగంలో 10 వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నట్లు కలెక్టర్ వివరించారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలకు చేయూతనిచ్చేందుకు 167 రకాల వర్కులు ఉన్నాయని, అందుకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని అమలుపరిచేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఇందుకు వ్యవసాయ అనుబంధ రంగాలలో జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారి విధానాలను పరిశీలించి, వాటిని ఇతర రైతులు కూడా పాటించేలా అధికారులు అవగాహన కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. రైతులకు మార్కెట్ అనుసంధానం బలోపేతం చేయడానికి అధికారులు స్పష్టమైన ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. రైతులకు లాభదాయకమైన పంటల ప్రోత్సాహం, ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యూహాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అవకాశాలపై అన్ని శాఖలు కలసి సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి రాము నాయక్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎల్డిఎం రమణ కుమార్, డిఆర్డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి విజయ్ ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి శుభదాస్, సిరికల్చర్ అధికారి శోభారాణి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, మార్కెటింగ్, సహకార, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా పరిస్థితులు వివరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

మచ్చాకు సనాతన దత్త బంధు బిరుదు..!

- దత్త జయంతి సందర్భంగా బిరుదు ప్రధానం చేసిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ దత్త విజయానందతీర్థ స్వామీజీ - రూ.లక్ష నగదుతో పాటు జ్ఞాపిక అందజేత

సనాతన దత్త బంధు బిరుదు అవార్డు అందుకుంటున్న మచ్చరామలింగారెడ్డి , గణపతి సచ్చిదానంద స్వామిజీతో మచ్చారామలింగారెడ్డి, ఇతర ముఖ్యులు

అనంతపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాకు చెందిన జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి జర్నలిస్టు, క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డికి సనాతన దత్త బంధు బిరుదు వరించింది. గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలిం గారెడ్డి క్రీడారంగంలో జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన సేవలకు ఆధ్యాత్మికం రంగంలో దత్తపీఠంకు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేసిన 21 మందికి దత్త జయంతి సందర్భంగా మైసూర్ దత్త పీఠం ఆధ్వర్యంలో సనాతన దత్త బంధు అనే బిరుదు కోసం ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే కర్ణాటక రాష్ట్రం మైసూరులోని నంజనగూడు రోడ్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో గురువారం అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగానే మీడియా రంగంలో సనాతన దత్త బంధు బిరుదుకు ఎంపికైన మచ్చా రామలింగారెడ్డికి దత్త పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. మచ్చా రామలిం గారెడ్డికి రూ.లక్ష నగదు తో పాటు జ్ఞాపికను అందజేసి భవిష్యత్తులో క్రీడారంగంలో మీడియా రంగంలో మరిన్ని సేవలు అందిం చాలని ఈ సందర్భంగా మచ్చా రామలిం గారెడ్డిని స్వామీజీ ఆశీర్వదించారు.

పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ జీఓకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

కొత్త పంచాయతీల ఏర్పాటుపై కసరత్తు పూర్తి చేయాలి - తుది నివేదికను త్వరితగతిన ప్రభుత్వ ఆమోదం కోసం పంపాలి - అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం

మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త.

మడకశిర నియోజకవర్గంలోని ప్రతి గ్రామ ప్రజలకు పరిపాలనను, పంచాయతీలను అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలోని అన్ని మండల స్థాయి అధికారులను స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఆదేశించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ:రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ ఉత్తర్వులను అనుసరిస్తూ పరిపాలనా సౌలభ్యం కోసం తగిన విధంగా పంచాయతీలను పునర్ వ్యవస్థీకరణ చేయాలని కోరారు. మడకశిర నియోజక వర్గంలో 351 గ్రామాలకు ప్రస్తుతం 66 పంచాయతీలు మాత్రమే ఉన్నాయని, ప్రజలు పంచాయతీలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం పంచాయతీలు పెంచాల్సిన అవసరత ఉందని, దీనికి సంబంధించిన విషయాల్లో గ్రామాల నైసర్గిక స్వరూపాలకు అనుగుణంగా పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ చేయాలని కోరారు. గ్రామీణా భివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేసి తీసుకురావాలని, వాటిని ప్రభుత్వానికి అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, నియోజకవర్గం లోని 5 మండలాల ఎంపీడీఓలు, ఈఓ పీఆర్డీలు, అధికారులు పాల్గొన్నారు.

ఐదు మండలాల ఎంపీడీవోలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి

లక్ష్యసాధనకు విద్యార్థులు నిరంతరం కష్టపడాలి

విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ సూచన.

కనేకల్లు డిసెంబర్ 04 ప్రభాతవార్త

నూతన లైబ్రరీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కష్టపడి చదివినప్పుడే ఉన్నత ఫలితాలు సాధిస్తారని లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో కష్టపడాల్సి ఉంటుందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలన్న ఉన్నత లక్ష్యంతో తన కుమారుడు నారా లోకేష్ బాబుకు విద్యాశాఖ మంత్రి పదవినీ ముఖ్యమంత్రి చంద్రబాబు అప్పగించానన్నారు. విద్యాశాఖలో నారా లోకేష్ బాబు అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. వాటి ఫలితంగా సామాన్య కుటుంబాల పిల్లలు మంచి విద్య అభ్యసించా కలుగుతున్నారన్నారు. పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన డ్రస్సులు, స్కూల్ బ్యాగులుతో పాటు పాఠశాలల్లో చదువుకునేందుకు చక్కటి వాతావరణం, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. నాణ్యమైనవిద్యను అందరికీఅందిస్తే మంచి పౌరులుగా తయారవుతున్న ఉద్దేశం ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. జీవితంలో మీరు ఏమి కావాలనుకుంటున్నారో ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. దాన్ని సాధించడానికి నిరంతరం కష్టపడాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నారెడ్డి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్ రాజు, మాజీ కన్వీనర్ లాలేప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, ఎస్.కే. మల్లికార్జున, రమేష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిగటోక ఆకుమచ్చ తెగులు, అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీపై శిక్షణ

బెలుగుప్ప, డిసెంబర్ 4 ప్రభాతవార్త

శిక్షణ కార్యక్రమంలో భాగంగా సూచనలు, సలహాలు ఇస్తున్న ఉద్యాన వన శాస్త్ర వేత్త

బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం గ్రామంలో సిగటోక ఆకుమచ్చ తెగులు, అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉద్యాన శాస్త్రవేత్త డా.శ్రీనివాస రెడ్డి, సిగటక ఆకుమచ్చ తెగులుపై రైతులకు వివరించి సూచనలు, సలహాలు ఇచ్చారు. తెగులు ప్రారంభ దశలో పసుపు మచ్చలు ఏర్పడి తర్వాత బూడిద గోధుమ రంగుకు మారి ఆకులు ఎండిపోతాయని వివరించారు. ఇది సోకకుండా ఉండాలంటే తోటలో కలుపు మొక్కలను తొలగించడమే కాకుండా నీరు నిల్వ లేకుండా నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు. అరటి మొదటి, రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపికొనజోల్ 1 ఎం.ఎల్/లీటర్ నీటికి+మినరల్ ఆయిల్, రెండవ పిచికారి కార్బెండాజిమ్+మ్యాంకోజబ్ 1గ్రా/లీ నీటికి+మినరల్ ఆయిల్, మూడవ పిచికారీ నాటివో1గ్రా/లీటర్ నీటికి+మినరల్ ఆయిల్, పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దేవానంద్, హార్టికల్చర్ ఆఫీసర్ కృష్ణ తేజ, గ్రామ రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

ఎవరు లేకపోయినా నేనున్నానమ్మా మానవత్వాన్ని చాటుకున్న ఎస్సై లోకేష్

కంబదూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త

అనాథ వృద్ధురాలి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తున్న ఎస్ఐ లోకేష్

వృద్ధురాలి భౌతికయాన్ని అంతిమ యాత్రకు తీసుకెళ్తున్న ఎస్సై, తదితరులు

ఓ పోలీస్ అధికారి కర్తవ్యంతో పాటు మానవత్వాన్ని చాటుకున్నాడు. కంబదూరు మండలం అండేపల్లి గ్రామంలో నివాసముంటున్న కంసలి అనసూయమ్మ(73) అనే అనాథ వృద్ధురా లు గురువారం తెల్లవారుజామున వయోభారంతో అనారోగ్యాల కారణంగా కన్నుమూసింది. అనాథ వృద్ధ మహిళ మృతదేహానికి అంత్యక్రియలు చేయడానికి ఎవరు ముందుకు రాని పరిస్థితి ఏర్పడిం ది. సమాచారం అందుకున్న కంబదూరు ఎస్సై లోకేష్ ఘటన స్థలానికి చేరుకుని సానుభూతితో స్పందించారు. వృద్ధురాలికి ఎవరూ లేరని గ్రామస్తులు చెప్పడంతో ఎవరూ లేకపోయినా నేనున్నానమ్మ అంటూ.. ఎస్సైలోకేష్ స్వయంగా ముందు కు వచ్చి సొంతఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించేబాధ్యత తీసుకున్నారు. పోలీస్ సిబ్బంది, పారిశుధ్యకార్మికుల సహాయంతో అంతిమయాత్రకు కావల సిన ఏర్పాట్లు చేసుకుని ఆమెకు గౌరవప్రదంగా చివరి వీడ్కోలు పలికారు. జీవితంలో చూసుకునేవారు లేకపోయినా చివరి ప్రయాణంలో అయిన ఒంటరిగా వెళ్లకుండాచూడాలి అనేభావంతో ఆయనచేసిన ఈపని స్థానికులను కదిలించింది. మానవత్వం చాటుకున్న ఎస్సై ను ప్రజలు అభినందించారు.

బాల్య వివాహ నిర్మూలనపై రెడ్స్ ఆధ్వర్యంలో అవగాహన

కళ్యాణదుర్గం రూరల్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న రెడ్స్ ప్రతినిధులు

బాల్య వివాహ నిర్మూలనలో భాగంగా మండలంలో అన్ని విభాగాల అధికారుల సమక్షంలో మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో రెడ్స్ ప్రతినిధుల ఆధ్వర్యం లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల క్యాంపెయిన్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్క్రీనింగ్ ద్వారా వీక్షించి జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్ర మంలో పాల్గొన్న రెడ్స్ డైరెక్టర్ భానుజ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామాన్ని బాల్య వివాహరహిత గ్రామంగామార్చాలనే లక్ష్యంతో అధికారులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం బాల్య వివాహ నిరోధక పోస్టర్లను విడుదల చేశారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లి చేయాలని స్పష్టంచేశారు. తక్కువవయస్సులో వివాహాలుశారీరక, మానసిక, ఆర్థిక సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. అలాగే, మానసిక ఒత్తిడి, శారీరక అనారోగ్యం, ముందస్తు వృద్ధాప్యం వంటి సమస్యలు కూడా బాల్య వివాహాల వల్ల వస్తాయని చెప్పారు. బాల్య వివాహం జరిపించే ప్రయత్నాలు ఎక్కడైనా గుర్తించిన వెంటనే 1098 చైల్డ్‌లైన్ నెంబరుకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. పిల్లలు చదువుపై దృష్టిపెట్టి తమ భవిష్యత్తు నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాపూజీ రెడ్స్ ఎన్జీవో జిల్లాకోఆర్డినేటర్ జయమ్మ, బాలరాజు పాల్గొన్నారు.

కోటి సంతకాల పుస్తకాలు అందజేత

హిందూపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

సంతకాల పుస్తకాన్ని అందిస్తున్న దృశ్యం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని కలిసి మలుగూరు గ్రామ పంచాయతీకు సంబంధించి కోటి సంతకాల పుస్తకాలు స్థానిక నాయకులు అందజేశారు. సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ యాకాశప్ప, రూరల్ మండలం కన్వీనర్ సంతెబిదనూరు రాము, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమణ, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు అమీర్ ఖాన్, సీనియర్ నాయకులు రంగాపురం కొల్లప్ప, చలపతి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, శేఖర్, బాలాజీ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం

డి.హిరెహాళ్ డిసెంబరు 4 ప్రభాతవార్త

భక్తుల మధ్య పురవీధుల్లో కదులుతున్న స్వామి వారి తేరు

శ్రీనీలకంఠేశ్వరస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం డి.హిరెహాళ్ నీలకంఠేశ్వర స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని అర్చకులు వేకువజామునే స్వామి వారిని జలాభిషేకంతో శుద్ధిచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, విశేష పుష్పలంకరణతో విశ్వాభిషేకం, రుద్రాభిషేకం భావించి మహా మంగళహారతి అనంతరం

స్వామివారి ఉత్సవాల్లో భక్తులతో పాటు పాల్గొన్న సీఐ వెంకటరమణ

భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. ఉత్సవాల్లో భాగంగా సాయంకాలం స్వామి వారి ఆలయ ప్రాంగణం నుండి ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారి రథోత్సవం భక్తుల కోలహాల మధ్య పురవీధుల గుండా సాగింది. ప్రతి సంవత్సరం డిసెంబరు మాసంలో సాంప్రదాయ పద్ధతులతో ఆలయ ట్రస్టు సభ్యులు జరపడం ఆనవాయితీగా వస్తోంది. స్వామివారి ఉత్సవాలకు అటు కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులతోపాటు అనంతపురం ప్రాంతానికి చెందిన భక్తులతోపాటు అనంతపురం ఉమ్మడి జిల్లాలో నుండి భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్. ఐ. గురు ప్రసాద్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూసేకరణ చట్టబద్ధంగా జరపండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

హిందూపురం టౌన్ డిసెంబర్ 04 ప్రభాతవార్త

హిందూపురం లేపాక్షి మండలాలలో జరుగుతున్న భూసేకరణ చట్టబద్ధంగా జరపాలని చట్టానికి విరుద్ధంగా భూసేకరణ జరుగుతున్నట్లు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ నాయకులు ఆరోపించారు. గురువారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూపురం మండలంలోని ఒక గ్రామంలో మాత్రమే ఆర్డిఓ గ్రామసభ నిర్వహించారని మిగతా గ్రామాలలో గ్రామసభ కూడా నిర్వహించకుండా భూసేకరణ ఎలా చేపడుతారని ప్రశ్నించారు. రైతుల హక్కులకు అనుగుణంగా భూసేకరణ జరిగి పరిహారం విషయంలో ప్రభుత్వం ఆలోచించి భూసేకరణ జరపాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సమావేశంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి రామకుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం అధ్యక్షుడు ఇండ్ల ప్రభాకర్, రైతు సంఘం నాయకుడు ధనాపురం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గర్భవతి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు కావాలి

బ్రహ్మసముద్రం డిసెంబర్ 4 ప్రభాతవార్త

వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం, బైరసముద్రం, వేపులపర్తి 2, పిల్లలపల్లి సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ఉన్న గర్భవతులందరికీ మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన బ్రహ్మసముద్రం మండలంలో ఈనెల ఆరుగురు గర్భవతులు పి హెచ్ సి లో కాన్పు అయ్యారని తెలుపుతూ, ప్రతి గర్భవతి అంగన్వాడి ఏఎన్ఎం దగ్గర నమోదు చేసుకున్న నాటినుండి కాన్పు అయ్యేంతవరకు అనేక జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భావది కాలంలో నాలుగు సార్లు డాక్టర్ గారి దగ్గర పరీక్షలు నిర్వహించుకోవాలని, ప్రతి నెలనెలా ఏఎన్ఎం దగ్గర బిపి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రెండుసార్లు టిటి టీకా వేయించుకోవాలని అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలని వీటితోపాటు అదనపు ఆహారం ఆకుకూరలు, పళ్ళు లాంటి అదనపు ఆహారం తీసుకుంటూ మధ్యాహ్నం పూట రెండు గంటల సేపు విశ్రాంతి తీసుకోవాలని, సాయం సమయంలో గంటసేపు వాకింగ్ చేయాలని తెలిపారు. కాన్పు సమయంలో ఆసుపత్రికి వెళ్లే విధంగా రవాణా సౌకర్యం చూసుకోవాలని ప్రతి గర్భవతి తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు కావాలని సూచించారు. దాదాపుగా 22 మంది గర్భవతులకు బిపి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, సూపర్వైజర్ రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, ఏఎన్ఎం ఉమా, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ కుమార్, ఆశా కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కుందుర్పిలో ఎమ్మెల్యే సురేంద్రబాబు పర్యటన

కుందుర్పి, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జూనియర్‌కళాశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశా నికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు టీడీపి మండల కన్వీనర్ ధనుంజయ మీడియాకు తెలిపారు. కావున టీడీపి నాయకులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అయ్యప్ప భక్తుల సేవలో భగీరథి నవీన్

హిందూపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. స్థానిక పేట శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయం పాలకమండలి చైర్మన్ భగీరథి నవీన్ ఆర్థిక సౌజన్యంతో గురువారం మధ్యాహ్నం భక్తులకు ఈ సౌకర్యం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, అన్నదాన కమిటీ చైర్మన్ రమేష్ కుమార్ నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమానికి నవీన్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పాఠశాలలు, కళాశాలల్లో మెగా పీటీఎం

-వరుసగా రెండవ ఏడాది కొనసాగనున్న కార్యక్రమం

ఉరవకొండ, డిసెంబరు 4 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడానికి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) శుక్రవారం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో జరుగనుంది. ఇందుకోసం విస్తృతంగా ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఉదయం 9 గంటల నుండి జరిగే పీటీఎంలకు ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు ఇదివరకే విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ప్రభుత్వం మెగా పీటీఎం 2.0ను గతంలో నిర్వహించగా ఇందులో 2 కోట్ల మందికిపైగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొనగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకున్న విషయం తెలిసిందే.

ఎస్టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం

నూతన కమిటీలు ఏర్పాటు చేసిన దృశ్యం

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టియు నిరంతరం పోరాడుతుందని జిల్లా కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణయ్యలు పేర్కొన్నారు. గురువారం స్థానిక స్కూల్లో గుత్తి, పెద్దవడుగూరు, యాడికి మండలాల నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. గుత్తి కమిటీ గౌరవ అధ్యక్షుడిగా కొలంబస్, అధ్యక్ష కార్యదర్శులుగా నారాయణస్వామి, చిన్నరామాంజనేయులు, పెద్దవడుగూరు కమిటీ అధ్యక్షుడుగా పులికొండ, కార్యదర్శిగా నాగేంద్ర, యాడికి కమిటీ అధ్యక్షుడిగా చలపతి, కార్యదర్శిగా హరినాథ్, తదితరులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా జిల్లా కౌన్సిలర్లను ఎంపిక చేశారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు

అగళి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్వామిని అలంకరించిన దృశ్యం

దత్త జయంతిని పురస్కరించుకుని అగళి దత్తాత్రేయ దేవస్థానంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర త్రిమూర్తులైన దత్తాత్రేయ స్వామికి వేకువ జామునుంచే పాలు, పెరుగు, తేనె సుగంధ ద్రవ్యాలతు, చెరుకు గడలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామిని ఉదయం నుంచి 1 గంట వరకు వివిధ రకాల పూలతో అలంకరించారు. శాస్త్రులతో ఘనంగా స్వామిపై పాటలు పాడారు. స్వామి వివిధ రూపాన్ని వివిధ పేర్లతో వర్ణించారు. భక్తులు అధిక సంఖ్యలో జజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. దివంగత సత్యనారాయణ శెట్టి కుటుంబీకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. దత్త జయంతి వేడుకల్లో పాల్గొంటే ఐశ్వర్యం సిద్దిస్తుందని శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు

రోశయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య 4వ వర్ధంతి వేడుకలు ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు దారా రాము, కొప్పరపు సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ కోటా రఘు, సభ్యులు జయంతి వెంకట్, పసుపుల హరిహరనాథ్, ఇల్లూరు సోమనాథ్, కందూరి మంజునాథ్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి కోటి సంతకాల సేకరణ

బెలుగుప్ప, డిసెంబర్ 4 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కోటి సంతకాలు సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, వెంకటేషులు, పాతన్న, భీమన్న, నరసింహులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి స్టాక్ పాయింట్ తనిఖీ

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గోదామును తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్ గోదామును గురువారం జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామమోహన్ ఆకస్మికంగా చేశారు. ఈ సందర్భంగా గోదాములో నిల్వ ఉన్న స్టాకును పరిశీలించారు. తదుపరి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, స్టాకిస్ట్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నులు పెంచలేదు..అపోహలు వద్దు

మున్సిపల్ చైర్మన్, కమిషనర్

వివరిస్తున్న చైర్మన్ రమేష్ చిత్రంలో కమిషనర్

హిందూపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను, నీటి పన్నుల గురించి ప్రత్యేక కౌంటర్ ను మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున గురువారం ఉదయం ప్రారంభించారు. పట్టణంలో ఇంటి పన్నులు పెరుగుతున్నాయని అవాస్తవాలను విని ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని, ఈరోజు నుండి ఏడు రోజులపాటు ఇంటి పన్నుల గురించి అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పన్నులు పెంచలేదని, జి.ఐ.ఎస్ (జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం) సర్వే ద్వారా పన్నులను సరిచేస్తున్నామని, పన్ను చెల్లింపు దారులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను అడిగి పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాఘవేంద్ర, ఆర్.ఓ. విజయభారతి, ఆర్ఐ షావలి, సచివాలయం సిబ్బంది, పన్ను చెల్లింపు దారులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నాణ్యత పరిశీలన

చిలమత్తూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

సిసి రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న దృశ్యం

హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండలం మరవకొత్తపల్లి గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్ల నాణ్యతను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ దేవనహల్లి ఆనంద్, హిందూపురం మంగేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణయాదవ్‌లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా సిసి రోడ్లను ఏర్పాటు చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ భాస్కర్, కె.ఆంజనేయులు, మండల జనరల్ సెక్రెటరీ రాజు, బలరాం, మరవకొత్తపల్లి సూరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ఏర్పాట్లను పరిశీలించిన తహశీల్దార్

లేపాక్షి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం జరగనున్న పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు ఏర్పాట్లను తహశీల్దార్ సౌజన్యలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు నాగరాజు, కుళ్లాయప్ప, హెచ్ఎం వివిసి గిరిలతో ఏర్పాట్లపై సమీక్షించారు. పిటిఎం కార్యక్రమానికి హాజరుకానున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను ఆహ్వానించేందుకు విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ రిహార్సల్ చేస్తున్నారు. ఓరియంటల్ పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రపరిచారు. సమావేశానికి అవసరమైన ఏర్పాట్లను రాత్రిలోపే పూర్తిచేయాలని వారికి సూచించారు. పంచాయతీ కార్మికులు ఇప్పటికే రహదారిని శుభ్రపరిచారు. తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంఈఓ నాగరాజు సమావేశపు ఏర్పాట్లపై చర్చించారు.

పేదవాడి ఆకలిని తీర్చడంలో "అన్న క్యాంటీన్లు" ఆదర్శం

రూ.5లకే రుచి, శుచికరమైన ఆహారం

సామాన్యుడి లాగా క్యూలో వెళ్లి పేదలతో కలిసి టిఫిన్ చేసిన ఎమ్మెల్యే

అన్న క్యాంటీన్ సందర్శించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 4 ప్రభాత వార్త:

అన్నా క్యాంటీన్లో క్యూలో వెళుతున్న ఎమ్మెల్యే

సామాన్యులతో కలిసి అల్పాహారాన్ని ఆరగిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా ఆహారం లేకుండా అలమటించకూడదని, ప్రతి పేదవాడు కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.5 లకే టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రికి నాణ్యమైన రుచి, శుచి కరమైన భోజనం అందిస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. గురువారం అధికారులు స్థానిక నాయకులతో కలిసి అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సందర్శించారు. క్యూలో వెళ్లి, వడ్డించుకుని పేదలతో కలిసి టిఫన్ చేయడం ఆకట్టుకుంది. పేదవారి మధ్యనే టిఫిన్ చేస్తున్న వారిని పలకరించి టిఫిన్ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తో పాటు ఆర్డిఓ వసంత కుమార్, వివిధ శాఖల అధికారులు కూడా టిఫిన్ చేయడం విశేషం. ప్రజలతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు కూడా అల్పాహారం తీసుకున్నారు.

ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

తాడిమర్రి డిసెంబర్ 4 (ప్రభాతవార్త)

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, ఎంపీడీవో, అధికారులు

ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యలపై సమావేశంలో చర్చించారు. సమావేశానికి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు, తాగునీరు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల పురోగతిపై సర్పంచులు వివరించారు. ఎంపీడీవో వెంకటరంగారావు, వైస్ ఎంపీపీ కృష్ణమ నాయుడు, డి వై ఎంపీడీవో విజయ్ శేఖర్ నాయుడు సమావేశంలో మాట్లాడి శాఖల పనితీరును వివరించారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మెచ్చిరి జయప్రకాష్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మెచ్చిరి జయ ప్రకాష్

ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎపి ఎమ్మార్పిఎస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి, ఉద్యమానికి నిబద్ధతగా పనిచేస్తున్న మెచ్చిరి జయ ప్రకాష్‌ను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నయమించారు. ఉద్యమాలను మరింత ప్రబలంగా నడిపించగలరని ఆశిస్తూ వారికి ఎమ్మార్పిఎస్ నేత దాసరి సువర్ణరాజు శుభాకాంక్షలు తెలిజేశారు.

శ్రీసాయిబాబా నేషనల్ డిగ్రీ కాలేజ్ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా.సరిత

శ్రీసాయిబాబా నేషనల్ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ కౌన్సిల్ సమావేశాన్ని ప్రిన్సిపాల్ డా.సి. సరిత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయ ప్రతినిధులు ప్రొ.జి.వెంకటరమణ పి.వెంకట రమణ, యమ్ మునినారా యణప్ప, కె.రామకృష్ణరెడ్డి పూర్వ ఉపకులపతి, డా.కె.కొండయ్య, ప్రొఫెసర్ కె.రామ గోపాల్, సభ్యులు పాల్గొఆన్నరు. ఈ సమావేశంలో కళాశాల వివిధ విభాగాధి పతులు పాల్గొని తమ విభాగాల్లో అమలు చేస్తున్న కొత్త పాఠ్యప్రణాళికలలో మార్పులు, కోర్సుల అభివృద్ధి సూచనలు, బోధన- అభ్యాస పద్ధతుల మెరుగుదలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక, అధ్యపకేతర బృందం పాల్గొన్నారు.

మీ మొబైల్ మీ ఇంటికి : సిఐ కౌలుట్లయ్య

శింగనమల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న శింగనమల కానిస్టేబుల్

జిల్లా ఎస్పీ పి.జగదీష్ వినూత్న ప్రజాసేవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య పేర్కొన్నా రు. గురువారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు పోగొట్టు కున్న ప్రజల ఇంటి వద్దకే అందజేసేలా మీ మొబైల్ మీ ఇంటికి కార్యక్రమాన్ని ప్రారంభించారని, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను చాట్ బాట్- సిఇఐఆర్ ద్వారా ఫిర్యాదును స్వీకరించి వాటిని గుర్తించి యజమా నులకు నేరుగా వారి గృహాల వద్దకు వెళ్లి అందజేయడం, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్ధేశ్యం అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ ట్రాకింగ్ పద్ధతుల సహాయంతో పోలీసు బృందాలు గుర్తించిన మొబైల్ పరికరాలను సంబంధిత యజమానులకు పారదర్శకంగా వేగంగా తిరిగి అందజేయనున్నారు. ప్రజల భద్రతతోపాటు వారి ఆస్తి రక్షణ కూడా మా బాధ్యత, ప్రజలు పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లు తిరిగి అందజే యడానికి ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉండకూడదు, అందుకే మీ మొబైల్ మీ ఇంటికి సేవలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 14 మొబైల్స్‌ను రికవరీ చేసి ఫోన్ యజమానుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సమావే శంలో శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్, ట్రైనీ ఎస్ఐ దయాకర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పామిడి మండలంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తర్వాత పామిడి మండలం దివ్యాంగులతో కేక్ కట్ చేసి దివ్యాంగుల దినోత్సవ స్లోగన్స్ చేశారు. సంవత్సర కాలంలో పింఛన్ల కోసం, కమిటీ హాల్ ఏర్పాటు చేయడం కోసం, ఇళ్ల పట్టాల కోసం అసోసి యేషన్ తరపున పోరాడి సాధించుకున్న విషయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుం తకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు సర్వేష్, ఉపాధ్య క్షుడు శివన్న, కార్యదర్శి నాగభూషణం, ఈసీ మెంబర్స్ బాలచంద్రారెడ్డి, హను మంత్ రెడ్డి, హనుమాన్ బాబు, కుమ్మర సుధాకర్, రామాంజనేయులు, కేశవ, ప్రతాపరెడ్డి, సుంకన్న, తిరుపాల్‌రెడ్డి, ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి సన్మానించారు.

అరటి రైతు నాగలింగంది ప్రభుత్వ హత్యే..!
వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 4 : ప్రభాతవార్త.

అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం ఆత్మహత్య బాధాకరమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అరటి ధరలు అమాంతం పడిపోవడంతో పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేక నాగలింగం గురువారం తన స్వగ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. చేతికొచ్చిన పంటలు అమ్ముకునే సమయానికి గిట్టుబాటు ధరలు లభించడం లేదని, ఈ క్రమంలోనే రుణభారం మోయలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని కోరారు.

కార్యకర్తలకు భరోసా కల్పిస్తూనే పార్టీ గెలుపే లక్ష్యంగా ముందకెళ్ళండి
- వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన పెమ్మక చెనకేశవరెడ్డి

పామిడి, డిసెంబర్ 04 ప్రభాతవార్త


.సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన పెమ్మక చెన్నకేశవరెడ్డి.

నాయకగణం సమన్వయంతో వ్యవహరించి కార్యకర్తలకు భరోసా కలిప్తూనే పార్టీ నిర్మాణంపై దృష్టిని కేంద్రీకరించి రాబోవు ఎన్నికల్ల గెలుపే లక్ష్యంగా ముందుకెళ్ళాలని వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి దిశానిర్దేశం చేశారు. వైసీపీ అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి గురువారం తాడేపల్లిలోని ఆపార్టీ కేంద్ర కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, మంగళగిరి ఇన్‌చార్జ్ మంతిరెడ్డి వేమారెడ్డిని కలిశారు. జిల్లా, ప్రత్యేకించి గుంతకల్లు నియోజకవర్గ రాజకీయ వ్యవహాలు, పార్టీ స్థితిగతులపై సజ్జల రామకృష్ణారెడ్డికి వివరించినట్లు పెమ్మక చెన్నకేశవరెడ్డి తెలిపారు. రాజకీయాల్లో ఓటమి గెలుపుకు నాంది అని మీరంతా కార్యకర్తలు అండగా ఉంటూ వారిలో మనోస్థైర్యాన్ని నింపాలని, మన (వైసీపీ) ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని సజ్జల రామకృష్ణారెడ్డి సూచించటం జరిగిందన్నారు. పార్టీ పామిడి పట్టణ ఉపాద్యక్షులు తుల్లాబాయ్, కిశోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో ఘనంగా జరిగిన దత్తాత్రేయ జయంతి

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త

దత్త జయంతి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వేడుకలకు హాజరైన భక్తులు

అనంతపురం నగరంలో ఉన్న రెండవ రోడ్డు చివరి గల శ్రీ కొలహపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయములో నిర్వహించిన దత్తాత్రేయ జయంతి వేడుకలు సంప్రదాయ బద్ధంగా ఘనంగా జరిగాయి. గురువారం రోజు ఉదయం మహాగణపతి దత్తాత్రేయుడు కొలహపూర్ మహాలక్ష్మి అమ్మవారు ఆంజనేయ స్వామి తదితర దేవత మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.

తరువాత ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బరాజు విజయకుమార్ వేదమంత్రోక్ష రణాల మధ్య మహాగణపతి పూజ దత్త వ్రతము నిర్వహించారు ప్రముఖ ఆధ్యాత్మిక గ్రంథము నవనా థుల చరిత్రను పఠనం చేసి అందులోని విశేషాలను భక్తుల కు పుబ్బ రాజు విజయ్ కుమార్ తెలియజేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దేవనూరు సుందరం, విజయ్ కుమార్, కురుబ చంద్రశే ఖర్ బాబు, ఐనేని నాగప్రసాద్, సిలోల రామకృష్ణ, ఇటికాల ఆనంద్, మనూరు నాగరాజరావు, కరణం నాగేశ్వరరావు, డి.రామ్మూర్తి, అనిత, సువర్ణ, రమా దేవి, శివమ్మ, నాగరత్నమ్మ, జయలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి, కెవిఎస్ ఎరపతి రెడ్డి తదిత రులతో పాటు 200 మంది పైగా భక్తులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు. పౌర్ణమి సందర్భంగా గురువారం రోజు సాయంత్రం పౌర్ణమి దీపము వెలిగించి భజన కార్యక్రమము నిర్వహించారు. దత్త జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ తరఫున నారాయణ సేవ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భాష్యం విద్యార్థులను అభినందించిన భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం నగరంలోని భాష్యం విద్యా సంస్థల్లో వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్‌ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. భాష్యం విద్యాసంస్థల్లో మాత్రమే విద్యతోపాటు ఆటలకు సముచిత స్థానం ఇస్తామని, విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సమానంగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జెడివో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, భాష్యం విద్యార్థులను అభినందించిన భాష్యం విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం నగరంలోని గల భాష్యం విద్యాసంస్థల్లో వివిధ తరగతులలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయికి ఆటల పోటీల్లో రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయికి ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల ను భాష్యం విద్యాసంస్థల మేనే జింగ్ డైరెక్టర్ సాకేత్ రామ్ వారి ని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ ..భాష్యం విద్యాసంస్థల్లో మాత్రమే విద్యతో పాటు ఆటలకు సముచిత స్థానం ఇస్తామని తెలియజే శారు. విద్యార్థులను అభినంది ంచారు విద్యార్థులకు సమానంగా రాణించాలని ప్రోత్సహించారు. ఈ కార్య క్రమంలో చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావ, మేనేజి ంగ్ డైరెక్టర్ సాకేత్ రామ్, అనంతపురం జిల్లా జడివో రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ ప్రణీత, అశోక్, సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అకాడమిక్ ఇన్స్రక్టర్లను నియమించాలి
- యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండి ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలకు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను విద్యార్థుల సంఖ్య ఆధారంగా నియమిం చాలని డీఈవో ప్రసాద్ బాబును యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగల్ టీచర్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు సెలవులు ఉపయోగించుకోవలసి వచ్చినప్పుడు సంబంధిత ఎంఈఓ లు ఎవరైతే సెలవు కావాలని కోరిన ఉపాధ్యాయులను వారిని ఉపాధ్యాయులను అరేంజ్మెంట్ చేసుకోవాలని ఎంఈఓలు ఉపాధ్యాయులకు చెప్పడం చాలా శోచనీయం అలాగే సమావేశాలలో ఆ ఉపాధ్యాయుల పట్ల బెదిరింపు ధోరణితో మాట్లాడటం సరైన చర్య కాదన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ.. గత సంవత్సరం 100 రోజుల పదవ తరగతి కార్యక్రమంలో సెలవు దినములలో పనిచేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేయాలని అలాగే ప్రస్తుత సంవత్సరం ప్రారంభం కాబోతున్న వందరో జుల పదవ తరగతి కార్యక్ర మంలో సెలవు దినాలను మినహా యించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాముడు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్ర మోహన్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జరిగిన జిల్లా స్థాయి పారా క్రీడలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పారా క్రీడలను ప్రారంబిస్తున్న దృశ్యం

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ సహకారంతో స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో దివ్యాంగులైన పిల్లలకు జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త టి.శైలజ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మంజుల పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. రన్నింగ్ షాట్ ఫుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్ వంటి క్రీడలలో అండర్ 17, అండర్ 19 విభాగాలలో బాలురు బాలికలు 150 మంది పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని నిర్వాహకులు తెలియ చేశారు

అన్నిటిలోనూ రాణిస్తున్న దివ్యాంగులు : శైలజ : అవకాశాలు కల్పిస్తే దివ్యాంగులు చదువులోనూ, ఆటలలోని అన్నిట్లో దివ్యాంగులు రాణిస్తున్నారని అలాగే సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తల్లి దండ్రులకు శైలజ తెలియచేశారు. దివ్యాంగులైన పిల్లలకు నిర్వహిస్తున్న ఈ పోటీలు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తుందని జిల్లా ఉప విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు.

మామిడి సాగు యాజమాన్య పద్ధతులుపై రైతులకు అవగాహన సదస్సు

ఆత్మకూరు డిసెంబర్ 4 ప్రభాతవార్త

మామిడి దిగుబడిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యాన శాఖ సైంటిస్ట్‌లు

మామిడి తోటలను పరిశీలిస్తున్న అధికారులు,రైతులు

మామిడి సాగు సస్యరక్షణ,యాజమాన్య పద్ధతులు,మామిడికి ఆశించే తెగులు నివారణ చర్యలుపై రైతులకు ఉద్యాన శాఖ సైంటిస్ట్‌లు మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఉద్యావన సహయ సంచాలకులు దేవనంద కుమార్,సైంటిస్ట్‌లు డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరైన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం మండలంలో మామిడి పంట మొగ్గ దశ,పూత దశలో ఉన్నందున కాయ కోయదశ వరకు వచ్చు తెగులు,పురుగు నివారణ గురించి రైతులకు అవగా హన కల్పించారు.చలి కాలంలో చలి తీవ్రత పెరిగే కొద్ది మామిడి పంటపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలిని,ఎప్పుటికప్పుడూ వాటికి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు.తద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. అనంతరం ఆత్మకూరులో రైతులు సాగు చేసిన మామిడి తోటలోకి వెళ్లి మామిడి పంటను పరిశీలించి,రైతులకు పలు సూచనలు ఇచ్చారు.మామిడిలో పూమొగ్గ రావడానికి,విచ్చుకొనుటకు ఆర్కా మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు,13:0:45 పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని,తేనే మంచు పురుగు పంటకు వ్యాపిస్తే వాటి నివారణకు బుప్రోఫెజిన్ 25ఎస్‌సి1.5 మి,లీ లేదా టాటా ఒడిస్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి మొక్కలకు పిచికారి చేయాలని తెలిపారు.బూడిద తెగులు వ్యాపిస్తే 1 గ్రాము మైక్లోబుటానిల్ లేదా హెక్సా కొనజోల్ 2 మి,లీ గ్రాములు లీటర నీళ్లలో కలిపి పిచికారి చేయాలని,మచ్చ తెగులు నివారణకు 1 గ్రాము తయోఫానెట్ మిథైల్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. పండు ఈగ నివారణకు ఎకరానికి 6-8 వరకు మిథైల్ యూజనాల్ ట్రాప్స్ మామిడి తోటలో కట్టుకున్నట్లయితే మగపండు ఈగలు ఆకర్షించబడి ట్రాప్‌లో పడి చనిపోవడం జరుగుతుందన్నారు.రసాయనకు డెల్టామేత్రిన్ 0.5 మిలీ మరియు వేపనూనె 1500పిపియం 2 మి,లీ నీటికి కలిపి పిచికారి చేయలన్నారు.మామిడిపంటలో కాయలు నిమ్మకాయ సైజు వచ్చిన తర్వాత ఫ్రూట్‌కవర్స్ కాయలకు తొడిగినట్లుయితే కాయ నాణ్యత పెరగడమే కాకుండా పండు ఈగ,సన్ బర్స్ నుంచి కూడా పంటను కాపాడుకోవడానికి పండ్ల కవర్లు రైతులు విరివిగా వాడాల్సిన అవసరం ఉన్నదని సైంటిస్ట్ డి.శ్రీనివాసరెడ్డి,సహాయక ఉద్యాన సంచాలకులు దేవానంద్‌కుమార్ రైతులకు తెలియజేశారు.మామిడిలో యాజయాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యావన విస్తరణ అధికారి శ్రీనివాసులు ,రైతుల సేవా కేంద్రం సిబ్బంది భార్గవి,వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి,రైతులు అక్కులప్ప,ఆదెప్ప, సుధాకర్‌రెడ్డి,రైతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన అధికారులు.

అనంతపురం రూరల్ డిసెంబర్ 04 ప్రభాతవార్త:

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండల పరిధి .లోని రూరల్ గ్రామపంచాయతీ సచివాల యం 2 లో అనంత డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాన్ని అధికారులు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం వర్చువల్ విధానంలో శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లాలోని అనంత డివిజన్‌కు కేటాయించిన నూతన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి కొత్త ఊపు ఇవ్వడానికి, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలకు సంబంధించిన అన్ని సేవలను ప్రజలకు మరింత దగ్గరగా తీసుకురావడానికి, పరిపాలనా వ్యవస్థను పారదర్శకంగా, వేగంగా మరియు సమయబద్ధంగా మార్చడానికి ఈ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదేవిధంగా అనంతపురం డివిజన్ పరిధిలోని గ్రామాలకు అభివృద్ధి మరింత వేగంగా చేరేందుకు ఈ కొత్త కార్యాలయం కీలకం కానుందని,ఈ స్థాయిలో సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఇక అనవసరంగా గా జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అత్యంత ప్రజాహిత నిర్ణయం. పవన్ కళ్యాణ్ అద్భుతమైన నిర్ణయంతో గ్రామాల అడుగడుగున అభివృద్ధి మరింతవేగం అందుకోబోతోంది. అనంతపురం ప్రాంతం అభివృద్ధి బాటకు మరొక ముందడుగు ఇది అని అన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, మండల్ జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామి కళ్యాణం

పెద్దపప్పూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మార్గశిరమాసం పౌర్ణమిని పురస్కరించుకుని పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థంలో గురువారం శ్రీలక్ష్మీసమేత అశ్వత్థనారాయణస్వామి కళ్యాణాన్ని వేదపండితులు బాలసుబ్రమణ్యశర్మ, సుధీర్‌శర్మ, సునీల్‌శర్మలు శాస్త్రోక్తంగా కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవను మేళతాళాల నడుమ వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. పౌర్ణమి సందర్భంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ చైర్మన్ బి.శివశంకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, చితంబరి, ఆలయ సిబ్బంది గురప్ప, అరుణ్, నారాయణ, రాఘవ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి అరటి రైతు ఆత్మహత్య

పుట్లూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

నాగలింగం (ఫైల్‌ఫోటో)

పుట్లూరు మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన అరటి రైతు నాగలింగం (46) పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతను మూడు ఎకరాల్లో అరటి సాగు చేయగా ప్రస్తుతం గెలలు కోతదశకు వచ్చాయి. మార్కెట్‌లో ధరలు లేని కారణంగా తనకున్న 15 లక్షల అప్పు తీర్చే మార్గం లేదని మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

భూ కబ్జాదారుల్ని ప్రశ్నిస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తారా
- ప్రశ్నించిన జిల్లా మాజీ జడ్జ్ కిష్టప్ప

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మాట్లాడుతున్న జిల్లా మాజీ జడ్జి కిష్టప్ప

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుంటే భూ కబ్జాదారుల నుంచి భూమిని రక్షించేందుకు వెళ్లిన గట్టు రామాంజిపై పోలీసులు రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా అంటూ జిల్లా మాజీ జడ్జ్ కిష్టప్ప తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల బహుజన రాజకీయ పార్టీల నేతృత్వంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆయన తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు భూముల పట్టాలను అందించేందుకు దళిత నాయకుడు గట్టు రామాంజనేయులు మాట్లాడేందుకు వెళ్లగా అతనిపై పోలీసులు అక్రమంగా రౌడీషీట్ ఓపెన్ చేయడం అత్యంత బాధాకరమని తీవ్ర స్థాయి లో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేదల ప్రక్షాన పోరాడే వారిపై అక్రమంగా పోలీసులు జులుం చూపిస్తున్నారని ఇది అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదల పక్షాన నిలబడే వారికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేపీ నారాయణస్వామి, శ్రీరాములు, బికేస్ ఆనంద్, దాసగాని కుల్లాయప్ప, ఐఎం ఎం బాషా, చిన్న ఆంజనేయులు, చెన్నకేశవ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు భరోసా ఇస్తే వారు దేన్నైనా సాధించగలరు

కూడేరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికల రక్షణ, విద్య, చట్టపరమైన అవగాహన పెంపును లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక 16 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా5వ రోజు కూడేరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో బాలికల చట్టాలు వారికున్న అవకాశాలు పై శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ఈ అరుణ కుమారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డా.బి.ఎన్.శ్రీదేవి అధ్యక్షత ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ గారి లక్ష్యం అనంతపురాన్ని బాల్యవివా హాలు లేని జిల్లాగా రూపొందించడం. దీనికి ప్రతి శాఖ, పాఠశాలలు, ఉపాధ్యా యులు, గ్రామీణ ప్రాంతాల్లో బాలబాలికలు చాలా అంశాల్లో దృఢంగా ఉన్నారని వారికి నైతిక విలువలతో కూడిన విద్య క్రమశిక్షణ ఇవ్వాలని కూడేరు మండలంలో అన్ని కళాశాలలో పాఠశాలలో బాలికల బాలుర అభ్యు న్నతికి ప్రణాళిక బద్ధంగా అవగాహన సదస్సులు అన్ని డిపార్ట్మెంట్ల సమన్వ యంతో ఏర్పాటు చేస్తామని వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమాదేవి ప్రిన్సిపాల్, సూపర్వైజర్ ఇతర బోధనా సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు..

ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అహుడా చైర్మన్‌కు ఘన సత్కారం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అహుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌ను గురువారం ఆ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 4వ డివిజన్ నాయకులు సాయికృష్ణ యాదవ్, 1వ డివిజన్ వరుణ్ కుమార్ గౌడ్, సాయి సిద్ధార్థ తదితరులు అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. భవిష్యత్‌లో టీసీ వరుణ్ మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి : సిఐటియు నేతలు

రాప్తాడు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

రాప్తాడు గ్రామపంచాయతీలో పనిచేసే గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని సిఐటియు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం రాప్తాడు గ్రామపంచాయతీ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాప్తాడు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య, వీధి దీపాలు, మంచినీరు, అనేక రకాల పనులు చేస్తూ పంచాయతీ అభివృద్ధికి, కృషి చేస్తున్న కార్మికులకు గత 5 నెలలుగా వేతనాలు లేక, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనేక రోజులుగా అధికారుల చుట్టూ తిరిగినా స్పందించని కారణంగా, ఆందోళనకు దిగారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు చెల్లించాలనీ, అవసరమైతే విధులు బహిష్కరించి నిరవ ధిక సమ్మెపోవటానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. 5 నెలలుగా వేతనాలు లేకపోతే కార్మికులు ఏం తిని గడుపుతారని మండిపడ్డారు. పనులు చెప్పడానికి వచ్చిన చేతులు జీతాలు ఇవ్వడానికి రావా అని, నిలదీశారు. జీతాలు ఇవ్వడానికి పంచాయతీలో ఆదాయం లేదని, అధికారులు చెబుతున్నారని, దీనికి కార్మికులు ఏ రకంగా బాధ్యత వహిస్తారని, పూర్తి బాధ్యత అధికారులదే అన్నారు.10, వ తేదీ వరకు చూస్తామనీ లేదంటే తిరిగి ఆందోళన కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు టి.గోపాల్, గ్రామపంచాయతీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శివప్రసాద్ రవి, కదిరప్ప, లక్ష్మిదేవి, ఆదెబ్బ తదితరులు పాల్గొన్నారు.

రేపు డా.బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఈ నెల 6న డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను జిల్లా కలెక్టర్ తరుపున నిర్వహించడం జరుగుతుందని కుష్బు కొటారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న విగ్రహానికి పుష్పాంజలిఘటించడం జరుగుతుందని, కావున జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, దళిత సంఘాల నాయకులు, జిల్లా ఎ స్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, ప్రజా నీకం అందరూ హాజరు కావాలని వారు కోరారు.

దివ్యాంగులకు ఏడు వరాలు ప్రకటించిన కూటమి ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

కూడేరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

దివ్యాంగులు బలహీనులు కారని అత్యంత ప్రతిభావంతులని, వారికి మద్దతునిస్తే, ఎంతటి అద్భుతాల నైనా, సృష్టించే సత్తా వారికుందని రాష్ట్ర వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రధాన అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ భిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసి రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు 7 వరాలు ప్రకటించడం హర్షించదగ్గ విషయవన్నారు. హ్యాట్సాఫ్ సీఎం, డిప్యూటీ సీఎం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అందరితోపాటు దివ్యాంగులకు సమాన అవకాశాలు, హక్కులు గౌరవం కల్పించేందుకు, అనుకూలమైన సమాజాన్ని నిర్మించాలనే దృఢసంకల్పంతో, దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం అమోఘమైన విషయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగుల జీవితాల్లో ఇంద్రధనస్సు వెలుగు లాంటి జీవితాన్ని చూడాలని సంకల్పంతో వరాలు ప్రకటించడం గర్వించదగ్గ విషయమన్నారు.

CHANGE OF NAME
I, TALLAM ADINARAYANASETTY KALAVATHI (OLD NAME), W/o K.A.MURALIDHAR, R/o. 9-1-58/76, FLAT NO :101 PANDURANGA NAGAR, Hindupur-515201, Sathya Sai District, A.P. I Changed my NAME TALLAM ADINARAYANASETTY KALAVATHI (OLD NAME) To KATTA KALA MURALIDHAR (NEW NAME) Henceforth, I may be Called as KATTA KALA MURALIDHAR for All purposes

పీవీకెకె ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన క్రీడా మహోత్సవం

- మూడు రోజులు పాటు జరగనున్న క్రీడలు
- ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ వైస్ చాన్సలర్ సుదర్శన్ రావు రాక

అనంతపురం, డిసెంబర్ 4 పభాతవార్త బ్యూరో

అనంతపురం శివారులోని స్థానిక రుద్రంపేట పీవీకెకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో గురువారం ఇంటర్ జూనియర్ కళాశాలల క్రీడా మహో త్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైం ది. ఈ క్రీడలు మూడు రోజుల పాటు నిర్వహించబ డతాయి. జిల్లా నలుమూలల ఇంటర్ కళాశాలల నుంచి విచ్చేసిన వందలాది మంది విద్యార్థులు తమ హర్షధ్వనులతో ప్రాంగణాన్ని సందడి మయం చేసి ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించిన ముఖ్య అతిథులు జేఎన్టీయూ అనంతపురం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు, జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ద్వారకానాథ్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీబాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.కిషోర్ పల్లె మాట్లాడుతూ.. జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో తమ కళాశాల, చదువుతో పాటు క్రీడా వసతు లను విస్తృతంగా అభివృద్ధి చేసిందని తెలిపారు. క్రీడా విభాగంలో ప్రత్యేక శిక్షకులు, మైదానాల నిర్వహణ, క్రీడా పరికరాల సమకూర్పు వంటి విషయాలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. జేఎన్టీయూ అనంతపురం వైస్ చాన్సిలర్ ప్రొఫెసర్ సుదర్శనరావు మాట్లాడుతూ.. శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ, పోటీతత్వం పెంచడంలో

క్రీడలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీబాలాజీ విద్యా సంస్థల అధినేత పల్లె వెంకటకృష్ణ కిషోర్‌రెడ్డి

క్రీడలను ప్రారంభిస్తున్న జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు

క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రికెట్, కబడ్డీ, బాస్కెట్‌బాల్, లాంగ్ జంప్, హై జంప్ వంటి 15కి పైగా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పల్లె సింధూర, ప్రత్యేకాధికారి ప్రో.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.రమేష్ బాబు, డీన్ డా.సంతోష్ కుమార్ రెడ్డి, పీవీకేకే డిప్లొమా ప్రిన్సిపాల్ డా,వైభవ్, బాలాజీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు, ఏఓ డా.మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయస్వామి రథోత్సవం

మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని భక్తరహళ్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, జిల్లెడు గుంట ఆంజనేయస్వామి బ్రహ్మారథోత్సవం గురువారం భక్తజన సందోహం నడుమ వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా రథం ముందు వేద పండితులు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ముందుగా లక్ష్మీ నరసింహస్వామి, ఆంజనేయస్వామి మూలవిరాట్లకు ఉదయం ప్రత్యే కంగా అభిషేకాలు అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

మధ్యాహ్నం 11:30 గంటలకు శ్రీ ఆంజనేయస్వామి, లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించి వాటిని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వా మిలు తలపై మోసుకుని ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అక్కడి నుండి గోవింద నామస్మరణతో రథం వద్దకు తీసుకొని వచ్చి రథంపై కూర్చోబెట్టారు. అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులు గోవింద నామ స్మరణతో పురవీధులకుండా రథన్ని లాగారు. ఈ రథోత్సవం కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివ చ్చారు. రథం పైకి భక్తులు అరటి పండ్లు, బొరుగులు వేసి మొక్కుబడలు సమర్పించారు. మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి దేవదాయ శాఖ అధికారి నరసింహ రాజు.రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ. కన్వీనర్ నాగరాజు.వైబిహళ్లి సర్పంచు రామాంజనేయులు. భక్తులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు. నేడు భూతప్పల ఉత్సవ ంబ్ర హ్మో త్సవాల సందర్భంగా శుక్రవారం జ్యోతుల ఉత్సవం, మధ్యా హ్నం భూతప్పల ఉత్స వం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి నర్సింహ రాజు తెలిపారు. వేకువజం నుంచి జ్యోతుల ఉత్సవం, గ్రామసభ మధ్యా హ్నం 12:30 గంటలకు భూతప్పల ఉత్సవం, అనంతరం ఆలయంలో పొంజు ఉత్సవం, రాత్రికి ముత్యాల పల్లకి ఉత్సవం జరగనున్నట్లు తెలిపా రు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వెళ్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

ఇరుముడితో 25వ సారి అయ్యప్ప సన్ని దానానికి ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 25వ సారి ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకు బయలుదేరారు. 41వ రోజుల పాటు నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే హైదరాబాద్ లోని శ్రీ ధర్మశాస్త భక్త సమాజంలో ఇరుముడి తీసుకున్నారు. అరుణ్ గురుస్వామి చేతుల మీద ఈ ఇరుముడి కార్యక్రమం జరిగింది. శ్రీ ధర్మశాస్త భక్త సమాజంలో మహాపడి పూజ ఎంతో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో పాటు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సన్నిహి తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన సన్నిహితులతో కలిసి అయ్యప్ప సన్నిధానానికి బయలుదేరారు. ఇప్పటికే 24సార్లు అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు 25వ సారి దీక్షలో సన్నిధానంకు వెళ్లారు...

ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుబాటి, కుటుంబ సభ్యులు

అహుడ అభివృద్ధిని వేగవంతం చేయండి

అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణలో మరింత పురోగతి సాధించాలి - అహుడ సమీక్ష సమావేశంలో చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

అహుడా అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు అక్రమ లేఅవుట్ ల క్రమబద్ధీకరణలో మరింత పురోగతి సాధించాలని అహుడ చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక అహుడ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో చైర్మన్, చైర్పర్సన్ లు పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఎంఐజి లేఅవుట్ లు, ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ లలో అత్యధిక మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారుడు సంతృప్తి చెందేల అభివృద్ధి పనులు ఉండాలన్నారు. నగరంలో పింక్ టాయిలెట్ల నిర్మాణానికి సత్వర చర్యలు చేపట్టాలని సూచిం చారు. సమస్యల పరిష్కారంలో ఎప ్పటికప్పుడు చిత్తశుద్ధితో వ్యవహరించాలని చైర్మన్ టిసి వరుణ్ ఆదేశించారు. కార్య్ర కమంలో అహుడ సెక్రట రీ రామకృష్ణా రెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్, కేఎం డి. ఇషాక్, ఎగ్జి క్యూట్ ఇంజనీర్ దుష్యం త్, డిఈ రేవంత్, జేపిఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మె ంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ టి సి వరుణ్ తదితరులు

స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో హోంగార్డ్స్ కు ఆటల పోటీలు

డిసెంబర్ 6 న హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆటల పోటీల నిర్వహణ

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

హోంగార్డులలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ అభివృద్ధికి ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ వెల్లడించారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో హోంగార్డులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు హోంగార్డులలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ అభివృద్ధికి ముఖ్యమైన వేదికగా నిలుస్తాయని ఎస్పీ అభిప్రాయపడ్డారు. డిశంబర్ 6 వ తేదీన హోంగార్డుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో భాగంగా పురుషుల విభాగానికి 100 మీటర్ల పరుగు, షాట్ ఫుట్ , వాలీబాల్ , టగ్ ఆఫ్ వార్ ... మహిళా విభాగానికి 100 మీటర్ల పరుగు, షాట్ ఫుట్,లాంగ్ జంప్ , లెమన్ , స్పూన్ , మ్యుజికల్ ఛేర్ ఆటలు జరిపారు. అధిక సంఖ్యలో హోం గార్డ్స్ పాల్గొని ఉత్సాహంగా పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ క్రీడలు, ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మరింత ప్రాధాన్యం చేకూరుస్తున్నాయి. సిబ్బంది స్ఫూర్తి, ఆరోగ్యం, సమిష్టి నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు డిశంబర్ 6న జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. పాల్గొన్న ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఐ లు పవన్‌కుమార్, మధు, హోంగార్డు ఇన్చార్జి జాఫర్ , ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్ , మగ్బుల్ , ఏఆర్ ఎస్ఐ లు నాగేశ్వరరావు, గంగన్న, బాబాఫకృద్దీన్, తదితరులు

హోంగార్డుల ఆటల పోటీలు నిర్వహించిన జిల్లా పోలీసులు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. పలు సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధ్యమై నంత మేరకు సమస్యలను ఇక్కడే పరిష్కారం చేస్తామన్నారు. దీర్ఘకాలిక సమస్యలను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 40 ఫిర్యాదులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 54 మంది లబ్ధిదారులకు గాను 20.02 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టాలి

: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ డిసెంబర్ 04 ప్రభాతవార్త

డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పోలీసు వారితో సమన్వయం చేసుకుని డ్రగ్స్ మరియు గంజాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని జూనియర్ కళాశాలల్లో జెఎన్టియు, ఎస్కేయూలలో ఇప్పటికే ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం పూర్తికాగా, ఈగల్ క్లబ్స్ తో కలిపి అన్నిచోట్ల అవగాహన కల్పించాలన్నారు. డీఅడిక్షన్ సెంటర్ మరియు ప్రిజన్ వార్డ్ లకు అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, రైల్వే పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ యాక్టివిటీలను కొనసాగించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గంజాయి కేసుల గురించి వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పి రాజగోపాల్, డీఎస్పీ శ్రీనివాసరావు, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వలీ బాషు, ఈగల్ ఎస్ఐ హనుమంతు, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, రైల్వే అధికారి హమాన్ భాష, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

అంగరంగ వైభవంగా సిద్దేశ్వర స్వామి లక్ష దీపోత్సవం, పూలరథోత్సవం

వేడుకల్లో పాల్గొన్న ఆంధ్ర కర్ణాటక ప్రాంత భక్తులు
ముఖ్య అతిథులుగా విచ్చేస, మాజీ ఎమ్మెల్సీ

విశేష పూజల్లో సిద్ధేశ్వర స్వామి

ఉత్సవాల ల్లో టెంకాయ లు కొట్టిన మాజీ ఎమ్మెల్సీ

లక్ష దీపోత్స వేడుకల దృశ్యం

అమరాపురం డిసెంబర్ 4 ప్రభాతవార్త

దక్షిణ భారతదేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రంగా, భక్తుల కొంగుబంగారంగా మానవా కృతిలో విరాజిల్లుతూ భక్తుల కు దర్శనం ఇచ్చే హేమావతి హింజేరు సిద్ధేశ్వర స్వామి లక్ష దీపోత్సవం మరియు పూలరథోత్సవ వేడుకలు మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం అంగరంగ వైభవంగా భక్తుల కులాహలం మరియు భక్తి పరవశానికి నిలయంగా లక్ష దీపాలు వెలిగించి పూలరతోత్స వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సుప్ర భాత సేవ పంచామృత అభిషేకం రుద్రాభిషేకం కార్యక్రమాలను నిర్వహించి స్వామివారి మూల విగ్రహానికి రంగురంగుల పూలతో అలంకరణ చేసి విశేష పూజా కార్యక్రమాలను ఆలయ వస్తావ కమిటీ చైర్మన్ కరేగౌడు, దేవదాయ శాఖ ఈవో నరసింహారాజుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి స్వామివారి ప్రత్యేకపూజలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం దీపాలు వెలిగించి లక్ష దీపోత్సవ కార్యక్రమాలను ప్రారంభిం చారు. విచ్చేసిన ప్రముఖులకు ఆలయ కమిటీ, గ్రామపెద్దలు,టిడిపి నాయ కుల సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హేమావతి గ్రామం టిడిపి నాయకులు గరిష్ 101టెం కాయలను మాజీ ఎమ్మెల్సీ చేతులు మీదగాకొట్టిం చారు.

అనంతరం పూల రథోత్సవ వేడుక లసందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తిని దేవాలయం నుండి వీరఘసే మరియు వివిధ సాంస్కృతికళ నృత్య ప్రదర్శనలతో ఊరేగింపుగా పూల రథోత్సవం వరకు తీసుకెళ్లి ప్రతిష్టించి గ్రామంలో ప్రధాన వీధుల గుండా పూలరతోత్సవాన్ని లాగారు.ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు శ్రీసిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్నికమిటీ సభ్యులు హేమావతి అశ్వత్ నారాయణ, చల్లకెర క్ష్మీనా రాయణచారి, భీమసముద్రం సిద్ధప్ప, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కుల్లాయప్ప, అమరాపురం అద్దూరి ఈరన్న తదితరుల సమక్షంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా హిందూ ధార్మిక జన జాగృతి కార్యక్రమం బెంగళూరు కుమారి హారిక మంజునాథ్ లచే నిర్వహించబడినది, అదేవిధంగా చిత్తూరు జిల్లా శ్రీ మంజునాథ నాటకమండలి వారిచే భక్తి పరవశమైన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరాపురం పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ స్వామి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మదనకుంట రఘు ,దాదా పీర్, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, సీనియర్ నాయకులు కుమార్ స్వా మి, జయకుమార్, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి,మాజీ ఎంపిటిసి శివకుమార్, శ్రీనివా స్, దయానంద్, మహాలింగప్ప, ఎంపిటిసి ఓంకార్ స్వామి, శివన్న ,తిప్పేస్వా మి, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ బెగర్లపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం : ఏఐసీసీ ఆబ్జర్వర్

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 4 ప్రభాతవార్త:

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి శని గ్రహంలా దాపురించిందని, రాష్ట్రంలో వైకాపా-టిడిపి పార్టీలు రాహు-కేతువులుగా మారాయని ఏఐసీసీ ఆబ్జర్వర్ మరియు కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ అజయ్ సింగ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.పుట్టపర్తిలో నియోజకవర్గ సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన సంఘటన్ శ్రీజన్ అభియా న్ కార్యక్రమంలో మీడియాతో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ ఆబ్జర్వర్, రాజ్యసభ మాజీ సభ్యులు డా. నర్రెడ్డి తులసిరెడ్డి, మాజీ శాసనసభ్యురాలు కమలమ్మ పాల్గొన్నారు.దేశాన్ని అప్పుల లోయలోకి నెట్టివేసిన కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లలోనే 143 లక్షల కోట్ల అప్పు చేసి ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశిందని వారు వ్యాఖ్యానించారు."సబ్కా వికాస్ బదులు సబ్కా వినాష్ జరుగుతోంది" అని అజయ్ సింగ్ అన్నారు.విభజన చట్టం లోని అంశాల అమలు, ప్రత్యేక హోదా, ఉక్కు కర్మాగారం, ముఖ్యమైన ఓడరేవుల నిర్మాణం లాంటివన్నీ బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తుల సిరెడ్డి మండిపడ్డారు.రాష్ట్రంలో వైకాపా పాలనలో అవినీతి, జూదం, గంజా యి, ట్రక్ అరాచకాలతో రాష్ట్రం అస్తవ్యస్తమైందని, టిడిపి కూటమి పాలన మరో అడుగు ముందుకేసి కేవలం 11 నెలల కాలంలో 2.22 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచిందని ఆబ్జర్వర్లు ఆరోపించారు. విద్యుత్ సర్దు బాటు చార్జీల పేరుతో అదనపు భారాన్ని ప్రజలపై మోపడం, రైతుల పరిస్థి తిని మరింత దయనీయంగా మార్చడాన్ని వారు తప్పుపట్టారు.మద్యం పాలసీ వల్ల గ్రామాలకు గ్రామాలకు బెల్ట్ షాపులు విస్తరించాయని, పాఠశా లల్లోకూడా డ్రగ్స్ చేరిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్రం, దేశ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని, అందుకోసమే పార్టీని సంస్థాగతంగా బలోపే తం చేయడానికి సంఘటన్ శ్రీజన్ అభియాన్ చేపట్టినట్లు తెలిపారు. శక్తివం తమైన జిల్లా అధ్యక్షుడు, జిల్లా కమిటీ కోసం ఎంపిక ప్రక్రియ కొనసాగు తోందని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ అబ్జర్వర్

బిసిల పార్టీ అంటూనే బిసిలపైనే దాడులా..

- విజయభాస్కర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- వైసిపి రాష్ట్ర కార్యదర్శి, బిసి విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో టిడిపి నేతలు ఒకవైపు తమది బిసిల పార్టీ అని చెప్పుకుంటూనే మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిన బిసిలపైనే అప్రజాస్వామికంగా దాడులు చేస్తున్నారని - వైసిపి రాష్ట్ర కార్యదర్శి, బిసి విభాగం జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ విమర్శించారు. జిల్లా వైసిపిప కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాకు చెందిన వైసిపి జిల్లా అధికార ప్రతినిధి విజయ్‌భాస్కర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే ఓర్వలేక టిడిపి అల్లరి మూకలు ఆయన ఇంటిపై దాడి చేసి ఆయనను తీవ్రంగా గాయపరిచారన్నారు. విజయభాస్కర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బిసిలపై అనేక దాడులు చోటు చేసుకుంటున్నాయని విమర్శించారు. బిసిలకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తామని హామీలు ఇచ్చి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బిసిలపై దాడులకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కార్యకర్తల నుంచి నాయకుల వరకు దాడులు నిత్యకృత్యంగా మారాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల కోసం ఇచ్చిన హామీలను విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబునాయుడుకి మాత్రమే దక్కుతుందన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరిట కక్షపూరిత వాతావరణాన్ని కూటమి నేతలు నెలకొ ల్పారని విమర్శించారు. కూటమి నేతలకు రెడ్ బుక్ రాజ్యాంగం ఉంటే, మాకు భారత రాజ్యాంగం ఉందని, చట్టపరంగా తాము ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమంతో పాటు పేద ప్రజల అభ్యున్నతికి ఉపయోగపడే పనులను నాడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేస్తే నేడు పేదలకు ఆ ఫలాలు అందకుండా నిర్వీర్యం చేసే దిశగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. విలేకర్ల సమావేశంలో పార్టీ సిఇసి సభ్యులు మీసాల రంగన్న, బిసి విభాగం జిల్లా అధ్యక్షులు దేవేంద్ర, నగర విభాగం అధ్యక్షులు లక్ష్మన్న, కార్పొరేటర్ శ్రీనివాసులు, బిసి విభాగం నేతలు నవీన్‌కుమార్, వెంకటేష్‌లతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిసి రమేష్‌గౌడ్

డ్రాగా ముగిసిన ఆంధ్ర-కర్ణాటక క్రికెట్ టోర్నీ

అనంతపురం సిటీ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఆర్డిటి రాయలసీమ క్రీడా మైదానంలో జరుగుతున్న బిసిసిఐ కూచ్‌బెహార్ ట్రోఫీ అండర్-19మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్, కర్ణాటక అసోషియేషన్ జట్ల మధ్య నాలుగు రోజులుగా జరుగుతున్న మ్యాచ్‌లో చివరి రోజు డ్రాగా ముగిసింది. 4వ రోజు బ్యాటింగ్‌ను కొనసాగించిన ఆంధ్రజట్టు 179/9 పరుగులు సాధించి డిక్లర్ చేసింది. చివరి రోజు మ్యాచ్‌లో రాజేష్ 7 ఫోర్లతో 41 పరుగులు, సిద్ధుకార్తిక్‌రెడ్డి 5 ఫోర్లతో 50 పరుగులు చేశారు. కర్ణాటక బౌలర్ ధ్యాన్‌హిరేమత్ ఆరు వికెట్లు సాధించి ఆంధ్ర బ్యాట్స్‌మెన్‌లపై ఒత్తిడి తీసుకొచ్చారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక జట్టు 15 ఓవర్లలో 36 పరుగులు సాధించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆంధ్ర 3 పాయింట్లు, కర్ణాటక జట్టు 1 పాయింట్ సాధించారు. ఇరు జట్లతోపాటు మ్యాచ్ రెఫరీలు, ఇతర సిబ్బందికి ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, ఇతర ప్రతినిధులు మెమెంటోలను అందించారు. కార్యక్రమంలో ఏడిసిఏ కౌన్సిలర్ అన్సర్‌ఖాన్, మాజీ కార్యదర్శి భీమలి ంగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ మురళీ, క్యూరేటర్ మధు ఆచారి, ప్రతినిధులు టివి చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శర్మాస్‌వలి, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.



మ్యాచ్ రెఫరీకి మెమెంటోని అందిస్తున్న ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి



ఆంధ్ర-కర్ణాటక మధ్య జరుగుతున్న మ్యాచ్

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి తన స్వగృహంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు గురువారం పంపిణీ చేశారు. దాదాపు 46 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి లబ్దిదారులకు అందచేశారు. గన్నెవారిపల్లికి చెందిన చిన్నగోవర్ధన్ ఇటీవల ప్రమాదంలో ఒక కాలు తొలగించిన ఆపరేషన్‌కు సంబంధించి 9 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చింబిలి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

: చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి